జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
మంగళవారం | 28 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 13

## మొక్కజొన్న నిల్వలపై సమీక్ష రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఆదేశం



**నర్సంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు పండించిన మొక్క జొన్న నిల్వల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల

2 లో...



# రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తప్పవు
- కొనుగోలు ప్రక్రియ, రవాణా వేగవంతం గా జరగాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలిగితే అందుకు కారణం అయిన వారిపైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ మీద సోమవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, ఐకేపీ, సివిల్ సప్లై, రవాణ, మార్కెటింగ్ శాఖ ల అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు సంబంధిత అధికారులు అలర్ట్ గా ఉండాలని., అలసత్వం, నిర్లక్ష్యం వహించి రైతులకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులను కలిగిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఏఈఓ లు , సివిల్ సప్లై శాఖ అధికారులు ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం సందర్శించి అక్కడ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుందని పర్యవేక్షించాలని, ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఏ రోజూ కొనుగోలు జరిగిన

మిగతా 2 లో...

## అనంతసాగర్ కూడలిలో జంక్షన్ నిర్మాణానికి సన్నాహాలు

- -పరిశీలించిన కుడా ఛైర్మన్, ఎమ్మెల్యే



**హసన్‌పర్తి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):** హన్మకొండ–కరీంనగర్ జాతీయ రహదారిపై హసన్ పర్తి మండలంలోని ఎస్సార్ కళాశాల సమీపంలోని అనంతసాగర్ కూడలిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యపై దృష్టి సారించారు. వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే, సమస్యను వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన విజ్ఞప్తి మేరకు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ప్రణాళికాధికారి అజిత్ రెడ్డి తదితర అధికారులతో కలిసి సోమవారం అనంతసాగర్ కూడలిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కరీంనగర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉండటం, ఎస్సార్ కళాశాల విద్యార్థుల రద్దీ, అనంతసాగర్ గ్రామానికి వెళ్లే వాహనాల అధిక రాకపోకల కారణంగా ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సమస్యపై ప్రజలు

మిగతా 2 లో...

## ఇల్లంద మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్‌ను ఎమ్మెల్యే, నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్‌లో రైతులు తీసుకువస్తున్న ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు–అమ్మకాల పరిస్థితులను పరిశీలించి, అక్కడి సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మార్కెట్‌లో తూకం, నిల్వ, రవాణా వంటి అంశాల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతులు తమ పంట ఉత్పత్తులకు తగిన



మిగతా 2 లో...

## హిమాలయ శిఖరాగ్రాన పాత ముగ్ధుంపురం కిరణం!

- నేపాల్‌లోని మేరా శిఖరాన్ని అధిరోహించిన యువ శాస్త్రవేత్త సతీష్

**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** సాధించాలనే సంకల్పం ఉండాలే కానీ ఆకాశమే హద్దు అని నిరూపించాడు పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన యువ భూగర్భ శాస్త్రవేత్త ఇల్ల సతీష్. ఆటవిడుపుగా ప్రారంభించిన రాక్ క్లైంబింగ్ అలవాటును ఆశయంగా మార్చుకుని, ప్రపంచ శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తూ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజాగా నేపాల్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో గల మేరా శిఖరాన్ని (6,476 మీటర్లు) అధిరోహించి గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ఇల్ల కోమల–సమ్మయ్య దంపతుల మూడో సంతానమైన సతీష్, గత 17 ఏళ్లుగా ఆఫ్రికా ఖండంలోని ఐవరీ కోస్ట్‌లో భూగర్భ శాస్త్రవేత్తగా



మిగతా 2 లో...

## రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి...)

ధాన్యం ఆ రోజే ట్యాగ్ చేసిన మిల్లులకు వెంట నే దిగుమతి అయ్యే విధంగా, లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయం లో ఎవరైనా అల సత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతీ కేంద్రం లో ధాన్యం కొనుగోలు ఎంత జరిగింది మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలకు సంబందించిన సమగ్ర నివేదికని ఏ రోజుకు ఆరోజు సమర్పించాలని సివిల్ సప్లై డి ఏం ని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, సివిల్ సప్లై, రవాణా సంబంధిత శాఖల అధికారులు సమన్వయము గా పని చేసి జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా బాధ్యత యుతం గా వ్యవహారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సివిల్ సప్లై డి ఏం హతీ రామ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామ కృష్ణ, ఇంచార్జి డిఆర్డిఓ నూరోద్దీన్, ఇంచార్జి డిసిఎస్ఓ పావని తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ శిఖరాగ్రాన పాత ముగ్దుంపురం కిరణం!

(మొదటి పేజీ తరువాయి...)

పనిచేస్తున్నారు. వృత్తిరీత్యా బిజీగా ఉన్నప్పటికీ, సాహస క్రీడల పట్ల ఉన్న మక్కువతో గతంలో ఆఫ్రికాలోని ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని (5,895 మీటర్లు) అధిరోహించారు. అదేవిధంగా ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడంతో పాటు, పలు దేశాల్లో అత్యంత సాహసోపేతమైన బంగీ జంప్, ప్యారాచ్యూట్ జంప్‌లు చేసి వార్తల్లో నిలిచారు. కొత్త చరిత్ర సృష్టించిన సతీష్ ప్రస్తుత లక్ష్యంలో భాగంగా ఈనెల 19న మేరా శిఖరం అధిరోహణకు ట్రెక్కింగ్‌ను ప్రారంభించారు. ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటూ సాగిన ఈ ప్రయాణంలో ఏప్రిల్ 26 (ఆదివారం) ఉదయం 8 గంటలకు శిఖర అగ్రభాగానికి చేరుకుని తన విజయ కేతనాన్ని ఎగురవేశారు. ప్రస్తుతం ఆయన తిరుగు ప్రయాణం మొదలుపెట్టారని, మరో మూడు రోజుల్లో కింది భాగానికి చేరుకుంటారని సమాచారం. సతీష్ సాధించిన ఈ అద్భుత విజయంతో పాత ముగ్దుంపురం గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి, అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తగా ఎదుగుతూనే, సాహసయాత్రల్లో పతకాలు సాధిస్తున్న సతీష్ యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కొనియాడారు. క్షేమంగా తిరిగి రావాలని గ్రామస్థులంతా ఆకాంక్షిస్తున్నారు.

## మొక్కజొన్న నిల్వలపై సమీక్ష రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఆదేశం





(మొదటి పేజీ తరువాయి...)

దృష్ట్యా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నర్సంపేట అగ్రికల్చర్ మార్కెట్ గోదాంను సందర్శించి ఇప్పటివరకు వచ్చిన మొక్కజొన్న నిల్వల భద్రత ను పరిశీలించారు. గోదాం చేరిన ధాన్యాన్ని అక్కడికక్కడే కొనుగోలు చేసేలా ఏర్పాటు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతు నష్టపోకూడదని, రైతుకు న్యాయం జరిగే విధంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డిఎం మార్కెటింగ్ సురేఖ, మార్క్ఫెడ్ నిరంజన్, మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# చలాన్ల నుంచి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్ మార్పు

- ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ నిందితుడు
- మోసం కేసు నమోదు చేసిన పోలీసులు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని ఎంజీఎం జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో నంబర్ ప్లేట్ మార్చి వాహనం నడుపుతున్న వ్యక్తి పట్టుబడిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. మట్వాడ ట్రాఫిక్ ఎస్ఐ జి. సీతారాములు ఫిర్యాదు మేరకు సోమవారం ఉదయం సుమారు 11.30 గంటలకు ట్రాఫిక్ లిఫ్టింగ్ వాహనంతో ఎంజీఎం జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక ద్విచక్ర వాహనాన్ని ఆపి పరిశీలించారు. ప్రాథమికంగా వాహనం వెనుక నంబర్ ప్లేట్‌పై టి ఎస్ 24 ఏ 234 అని ఉండగా, సవివరంగా తనిఖీ చేయగా అది బజాజ్ ప్లాటినా వాహనమని, ఛాసిస్ నంబర్ ఆధారంగా అసలు రిజిస్ట్రేషన్ నంబర్ టి ఎస్ 03 ఈ ఎఫ్ 8585 అని తేలింది. తదుపరి విచారణలో ఆ వాహనం యజమాని గట్టు శ్రవణ్ కుమార్ (వెంకటాపురం గ్రామం, జఫర్‌గడ్ మండలం) అని తెలిసింది. వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి పొన్నాల రాజు (ఒంటిమామిడిపల్లి గ్రామం, ఐనవోలు మండలం)గా గుర్తించారు. నంబర్ ప్లేట్ మార్పుపై ప్రశ్నించగా ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి మరియు అధికారులు సులభంగా గుర్తించకుండా ఉండేందుకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు నంబర్ ప్లేట్ వాడినట్లు ఒప్పుకున్నాడు. అలాగే, తన ట్రాఫిక్ ఉల్లంఘనల బాధ్యతను ఇతర వాహన యజమానిపై మోపాలనే ఉద్దేశంతో ఈ చర్యలకు పాల్పడ్డట్లు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో మోసపూరిత ఉద్దేశంతో వాహన రిజిస్ట్రేషన్ నంబర్ మార్చినందుకు పొన్నాల రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు.

## అనంతసాగర్ కూడలిలో జంక్షన్ నిర్మాణానికి సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కుడా నిధులతో ఆధునిక సౌకర్యాలతో కూడిన జంక్షన్ నిర్మించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో విద్యార్థులు, స్థానిక ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. జంక్షన్ నిర్మాణానికి అవసరమైన రూపకల్పనలు వెంటనే సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని కుడా ఛైర్మన్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖ మరియు కుడా అధికారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు

- ఫిర్యాదుదారుల నుంచి డబ్బుల డిమాండ్
- విచారణలో రుజువైన ఆరోపణలు
- కానిస్టేబుల్‌పై శాఖపరమైన చర్య



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సుమన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. మొబైల్ ఫోన్ చోరీ కేసులో ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితుల నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై శాఖపరమైన విచారణ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ విచారణలో ఆరోపణలు నిజమని తేలినట్లు సమాచారం. దీంతో సంబంధిత అధికారుల సూచనలతో కానిస్టేబుల్ సుమన్‌ను సస్పెండ్ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో పోలీసు శాఖలో నైతిక ప్రమాణాలపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇల్లంద మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు





(మొదటి పేజీ తరువాయి...)

ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ముక్కలు/వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం ఉపయోగించవచ్చని భావిస్తున్న పాత ఎస్సీ హాస్టల్ భవనం మరియు పాత సినిమా హాల్‌ను అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ భవనాలను నిల్వ కేంద్రాలుగా వినియోగించుకునే అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే తాత్కాలిక గిడ్డంగులు, అదనపు నిల్వ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో ఎన్ రాంచందర్ రావు జన్మదిన వేడుకలు

- ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు
- పేదలకు స్వీట్లు, పండ్ల పంపిణీ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** నగరంలోని కాశిబుగ్గలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆదేశాల మేరకు, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు జన్మదిన వేడుకలను కాశిబుగ్గ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టపాసులు కాలుస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పేద ప్రజలకు స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎన్ రాంచందర్ రావు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయనకు భగవంతుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకం హరిశంకర్, మార్టిన్ లూథర్, మంద శ్రీనివాస్, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రమణారెడ్డి, కోమాకుల నాగరాజు, కోటా సతీష్, అల్లి అజయ్, మామిడాల సతీష్, ముచ్చర్ల ప్రభాకర్, గుర్రపు సత్యనారాయణ, కర్నే రవీందర్, చింతము రాజు, కుచన క్రాంతి, మూసిపేట నవీన్ గౌడ్, తమ్మిశెట్టి క్రాంతి, ఆకుతోట రాజు, బండి సుజాత, బండి నగేష్, అరికాల రవి, గోగి కార్ క్రాంతి, కందుకూరి శ్రీనివాస్, సిహెచ్ చంద్ర మోహన్, ఇనుముల అజయ్, పాలకొండ కోటి, చింతనూరి రాము, కందగట్ల మల్లికార్జున్, సిరిమల్లె తిలక్, రచ్చ రామనాథం, జన్ను సుబ్రమణ్యం, జన్ను నాగరాజు, ముబెట్టి ప్రవీణ్, ఓని వెంకటేష్, మెరుగు సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భద్రకాళీ దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

- **తొమ్మిదవ రోజు వేడుకలు వైభవం**

**హనుమకొండ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**





వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు తొమ్మిదవ రోజుకు చేరుకుని ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి డోలోత్సవం వైభవంగా జరిపారు.సోమవారం ఉదయం భద్రపీఠ సేవ, సాయంకాలం అశ్వవాహన సేవలతో అమ్మవారిని ఊరేగించారు. ఈ రోజు బ్రహ్మోత్సవాలకు ఉభయదాతలుగా అఖిల భారత పద్మశాలి సంఘం,వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల ప్రతినిధులు వ్యవహరించారు.పద్మశాలి సంఘం ఆహ్వానం మేరకు నగర మేయర్ గుండు సుధారాణి–ప్రభాకర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పద్మశాలి కులానికి చెందిన ప్రముఖులు పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యాలు సమర్పించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.తదుపరి శోడషోపచార పూజలు నిర్వహించి స్నపన మండపంలో అభిషేకం జరిపారు. నారీమణులచే కుంకుమార్చన అనంతరం హోమం నిర్వహించి డోలోత్సవం ఘనంగా సాగింది.ఆ తర్వాత భద్రవీర సేవ భక్తుల ఉత్సాహంలో జరిగింది. సాయంకాలం అశ్వవాహన సేవ కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల సందర్భంగా దాదాపు 2000 మందికి మహాన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ అధ్యక్షుడు ఈగ మల్లేశం, జిల్లా అధ్యక్షులు అడెపు రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైళ్ళ శాఖ డీజీపీ సౌమ్యా మిశ్రా ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, పూజ అనంతరం ప్రసాదాలు అందజేశారు.అలాగే తిరుపతి చెందిన భగవద్గీత ఉపాసకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రధానార్చకులు భద్రకాళి శేషు, మేయర్ దంపతులు కలిసి స్వామీజికి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు.సాయంకాలం ఎరుకల కులస్తులు దేవర యాదగిరి–శ్రీలత దంపతుల ఆధ్వర్యంలో అశ్వవాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ విషయాన్ని కార్యనిర్వహణాధికారి/సహాయ కమిషనర్ రామల సునీత వెల్లడించారు.

## భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ, మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఆవిర్భావ వేడుకలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు పార్టీ స్థాపన లక్ష్యాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై ప్రసంగించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ పాత్రను కొనియాడుతూ, భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు స్థానిక, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా





**ధర్మసాగర్, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి ):**ధర్మసాగర్ మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ ఇంచార్జి కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ PACS చైర్మన్, DCCB డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కన్వీనర్ బొడ్డు ప్రతాప్, వార్డు సభ్యులు మల్కిరెడ్డి మమత, బెల్లం ప్రేం, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు జుబేద లాల్ మహ్మద్, చాడ కుమార్, మెరుగు రాజిరెడ్డి, కమలేశ్, శాతబోయిన రమేశ్, దంతూరి బాలరాజు, కొలిపాక లవన్, బొడ్డు వంశీ, నాగవెల్లి విజయ్, బొడ్డు బాలు, మర్రిపెల్లి సుధాకర్, బండ మాధవ రెడ్డి, బొడ్డు భాస్కర్, బొడ్డు రమణాకర్, రాయిళ్ళ జంబు, ఆవుల రాజేష్, ఎం.డి. సలీం, ఏరుకొండ చిన్న, కొలిపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ప్రాబోధకి, ప్రబంధ సేవా కాలం, పరమపదోత్సవం కార్యక్రమాలు అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి మం త్రోత్సరణ మధ్య జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి



**హసన్‌పర్తి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):**హసన్‌పర్తి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై పరిశీలన చేపట్టారు. మండల కార్యదర్శి మంద సుచందర్ నాయకత్వంలో అనంతసాగరం, సీతంపేట, జయగిరి గ్రామాల్లో కూలీల పరిస్థితులను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ, కూలీలకు రావలసిన బకాయి చెల్లింపులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కష్టపడి పని చేసినప్పటికీ నెలల తరబడి చెల్లింపులు చేయకపోవడం అన్యాయమని, దీని వల్ల కూలీల జీవనోపాధి సంక్షోభంలో పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాల లేమి తీవ్ర సమస్యగా మారిందన్నారు. ఎండల్లో పని చేసే కూలీలకు త్రాగునీరు, నీడ కోసం డేరాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇక కూలీల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కూలి రేటుకు అదనంగా యాభై రూపాయలు పెంచాలని, ఉపాధి హామీ చట్టంలోని వంద రోజుల పనిని రెండువందల రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించడం, కూలి రేటు పెంపు, పనిదినాల పెంపు, కనీస సౌకర్యాల కల్పనపై చర్యలు తీసుకోకపోతే భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వెంకన్న, మెట్టు సోమన్న, సుబ్బరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి



**ఆత్మకూరు, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి ):**గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గో ఆరాధన ఉద్యమ ప్రతినిధి ఇరుసడ్ల సదానందం అన్నారు. గో ఆరాధన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ ముఖ్యమంత్రి కి తహసీల్దార్ కార్యాలయం ద్వారా గో ప్రేమికులు వినతి పత్రాలు అందించారు. డిప్యూటీ తహసిల్దార్ భాస్కర మూర్తి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గో సేవ కొరకు కేంద్ర చట్టం మరియు గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. గో పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి , వికాస తరంగిణి జిల్లా కార్యవర్గ సభ్యుడు సీనియర్ జర్నలిస్టు పోలు రాజేష్ కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి బయ్య పైడి ఆచార్య, ఉప్పునూతల శంకర్ జి, భాష బోయిన సాగర్, గుండెబోయిన కుమార్, పైడి, బూర దశరథం, పులి చేరి పైడి, పెరుమాళ్ళ స్వామి, సంగే కుమార స్వామి, టెంకుకురాల రామారావు, మంద రవి, కాటబత్తిని శీను, కొర్నెల్, చంద్రమౌళి, మరియు గో ఆరాధకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**హసన్‌పర్తి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):** హసన్ పర్తి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన భారత రాష్ట్ర సమితి ఎన్నో త్యాగాలు, ఎన్నో కష్టాలను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించిందన్నారు. రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అభివృద్ధి పథంలో నడిపించి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత పార్టీకి, ముఖ్యంగా నాయకత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షుడు జక్కు రమేష్ గౌడ్, సీతంపేట గ్రామాధ్యక్షురాలు రమ్య భగవాన్ రెడ్డి, సమ్మయ్య, సురేష్, హేమంత్, రాజేష్, మాజీ మండల ప్రజా ప్రతినిధి రజిత, చేరాలు సురేష్, రాజు, రాకేష్ పాల్గొన్నారు.



## నాగారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**పరకాల, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి ):** పరకాల మండలం నాగారం గ్రామంలో సోమవా రం రోజు తెలంగాణ ఆవిర్భా వ దినోత్సవ వేడుకలను బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి నాయకత్వం వహించారు. జిల్లా సీనియర్ నాయకులు చింతిరెడ్డి సాంబరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు మజ్జిగ పాకెట్లను పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వ హించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు పల్లెర్ల విద్యాసాగర్, జాలిగపు సంకీర్తన రాజు, పసుల కావ్య మధుకర్, జూపాక కార్తీక్, అరే లక్ష్మి సాంబరెడ్డి, గంఢ్రకోట తిరుపతి, అమ్మ బాబు, గౌరు రమణారెడ్డి, మద్దెల బాబు, పసుల సుధాకర్, కుండే భద్రయ్య, కంచ భద్రయ్య, కొత్త రవీందర్ రెడ్డి, అల్లే సమ్మికోమురు, అల్లే అప్పయ్య, వరికొల్ భద్రయ్య, వేల్పుల ఓదెలు, గంఢ్రకోట కుమార్, వంగ రాజు, శనిగరం భద్రయ్య, గౌరు వెంకట్ రెడ్డి, బండారి పద్మాకర్ పాల్గొన్నారు. మహిళా నాయకులు నాకీర్తి రాజక్క, పసుల నిర్మల, యువ నాయకులు అల్లే రాజకుమార్, పల్లెర్ల అనిల్, గొట్టే అనిల్, బండారి రవికుమార్, పల్లెర్ల సంజయ్, పోతుల క్రాంతికుమార్ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గ్రామంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శాయంపేట ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి:** మండలంలోని పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఉండేది కాదన్నారు. అసలు బీఆర్ఎస్ పార్టీ అనేది లేకపోతే ఇవాళ ఈ తెలంగాణ రాష్ట్రమే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంట శ్యాంసుందర్ రెడ్డి ఉపసర్పంచ్ తుడుం రాజు వార్డు మెంబర్లు గజ్జి రమేష్, గజ్జి రాజు, అంకేశ్వరం సాయి లక్ష్మీ మొగిలి, పోతుగంటి ప్రమీల సారయ్య, కొడిమాల మహేందర్ సీనియర్ నాయకులు బండ నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, వైద్యుల సాంబ రెడ్డి, బండ రజినీకర్ రెడ్డి, పల్లె బోయిన రామరాజు, పోతుగంటి సాంబరాజు, తుడుం రవీందర్,పోతుగంటి సుభాష్, తుడుం నాగరాజు, తుడుం ప్రభాకర్, నక్కరాజు, మొగిలి జాఫర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



**నడికూడ, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):** జల్సాలకు డబ్బులు ఇవ్వలేదని మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన అల్లె రవి కుమారుడు తరుణ్ (25) పరకాలలోని ఓ మొబైల్ షాపులో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. తన జీతంతో పాటు తరచూ తల్లిదండ్రులను కూడ డబ్బులు అడిగి ఖర్చు చేస్తూ ఉండేవాడు.ఈ నెల 26న జల్సాలకు డబ్బులు అడగగా తల్లిదండ్రులు ఇవ్వలేమని చెప్పడంతో మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం తల్లిదండ్రులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న తరుణ్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తండ్రి అల్లె రవి ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వరి కోత మిషన్ యజమానులకు డ్రైవర్లకు కౌన్సిలింగ్




**శాయంపేట ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** వరి కోత మిషన్ యజమానులకు డ్రైవర్లకు వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ వరి కోత సమయంలో రైతుల పంటకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు, జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హార్వెస్టర్ వినియోగంలో పాటించాల్సిన ముఖ్య సూచనలు తెలియజేశారు. వరి కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ తప్పనిసరిగా ఆన్ లో ఉంచాలి అన్నారు. మిషన్ ఆర్పియం ను 19–20వరకు ఉంచాలి, గేర్ స్పాట్ ను ఎ 2 నుంచి బి 1 స్థాయిలో ఉంచాలి,కోత సమయంలో ధాన్యం శుభ్రంగా ఉండేలా చూసి, చెత్త, పొడి వేరుపడేలా చూడాలి,ధాన్యం వృథా కాకుండా, నష్టం లేకుండా జాగ్రత్తగా కోత నిర్వహించాలి,రైతులతో సమన్వయం కలిగి, వారి సూచనలు పాటిస్తూ పని చేయాలి కోత చేసిన ధాన్యాన్ని నేల మీద పడకుండా, శుభ్రంగా సేకరించే విధంగా యంత్రాన్ని నడపాలి అన్నారు.హార్వెస్టర్లు సాంకేతిక ప్రమాణాల ప్రకారం పనిచేయడం చాలా ముఖ్యము రైతుల పంట నాణ్యతను కాపాడటం అందరి బాధ్యత ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ధాన్యం నష్టం లేకుండా చూడాలి అన్నారు. ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం లేదా రైతులకు నష్టం కలిగించడం జరిగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ క్రమశిక్షణతో, బాధ్యతతో పని చేయాలి అని హెచ్చరించారు.అధికారులు అందరికీ సమన్వయంతో పనిచేసి,రైతులకు నష్టం లేకుండా పంట కోత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్



**శాయంపేట,ఏప్రిల్27 ప్రజా జ్యోతి :** ప్రజలు మళ్లీ 'కేసీఆర్' నే కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని శాయంపేట గ్రామ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ 26వ' ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప సర్పంచ్ సుమన్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అడుగంటిందని అరాచకం తాండవిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో ఇప్పుడు "రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి" అనే నినాదం మార్మోగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా మళ్లీ ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొడిశెట్టి గణేష్, రంగు మహేందర్, కొడపాక బాబు, ముంజాల నాగరాజు, దైనంపెల్లి సుమన్, గంగుల కృష్ణారెడ్డి, సమ్మిరెడ్డి, బాసాని వెంకటేశ్వర్లు, బసాని సాంబమూర్తి,మేరుగుత్తి కరుణాకర్, డేవిడ్ రాజ్, మారపల్లి మోహన్, సమ్మిరెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**శాయంపేట ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ఎన్. రామచంద్ర రావు పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తూ, కార్యకర్తలకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలపర్చే దిశగా ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అలాగే ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, యువ మోర్చ జిల్లా నాయకులు లాడే శివ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు,గిద్దమరి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, కార్యదర్శి మేకల సుమన్, బత్తుల రవి భూత్ అధ్యక్షులు కదారి చంద్ర మౌళి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ గౌడ్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఓడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ జెండా గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ పైన జరుగుతున్న వివక్ష రైతుల కళ్ళల్లో అర్ధనారాలు వెనకబడి పోతున్న తెలంగాణను చూసి చలించిన కేసీఆర్ తెలంగాణ వస్తేనే ప్రజల కళ్ళలో వెలుగు వస్తుందని బ్రతుకులు బాగుపడతాయని నీళ్లు నిధులు నియామకాలు సాధించుకోవాలంటే దానికి ఏకైక మార్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కావాల్సిందే. ఎటు చూసినా నీళ్లు లేక బిడువాడుతున్న పొలాలు రైతుల ఆత్మహత్యలు తెలంగాణ వస్తేనే తప్ప మన బ్రతుకులు మారవు అని సంబండ వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ఈ ఉద్యమంలో ఎందరో అమరులయ్యారు అని అన్నారు. సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఉన్నత శిఖరాలకు రాష్ట్రాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి, తంగెళ్ల జంపయ్య, ఆరెపల్లి రాజయ్య, ఇనకొండ శ్యామల్ రెడ్డి, రావుల రాములు, వార్డు మెంబర్లు ఇలా సాగరం ప్రశాంత్, ఆరెపల్లి శ్రీనివాస్, రావుల రాకేష్, ఆరేపల్లి రమేష్, ముస్కే ప్రవీణ్, సీనియర్ నాయకులు బండి యాదగిరి, తంగేళ్ల జంపయ్య, కత్తాల లింగారావు, రావుల రవి, రేగూరి రమణా రెడ్డి, రావుల రాజయ్య, చేలుపూరీ కనకయ్య, కుక్కల సమ్మయ్య, యూత్ ప్రెసిడెంట్ రావుల అజయ్, రావుల భరత్, తంగెళ్ల శ్రీకాంత్, తంగేళ్ల అజయ్, లోకినీ సంతోష్, ముస్కే నిఖిల్, రావుల రాజు, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో కాంగ్రెస్ 'సంఘటన్ సృజన్





- **అభియాన్' రివ్యూ సమావేశం విజయవంతం**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి):** భువనగిరి పార్లమెంట్ పరిధిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సంఘటన్ సృజన్ అభియాన్" రివ్యూ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతంపై కీలక దిశానిర్దేశం చేశారు.బూత్ స్థాయి నుంచి మండల, గ్రామ కమిటీల వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని ఆమె సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ కె. శంకర్ నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఇ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు ధన్వంతి, బోనగిరి జిల్లా అధ్యక్షులు బీర్ల ఐలయ్య, టీపీసీసీ నేతలు రుద్ర సంతోష్, గంప వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా పార్టీని గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ముున్సిపల్ కమిషనర్ తీరు ఇకనైనా మారాలి

- ములుగు చౌరస్తాలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన హనుమాన్ జెండాల తొలగింపు చాలా బాధాకరం
- భగవంతుని జండాలను పార్టీ జెండాలతో పోల్చి తీసేయడం కమిషనర్ అవివేకమైన చర్య
- శ్రీ క్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి )**ములుగు జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన హిందూ సమ్మేళనం దృష్ట్యా ములుగులో సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి హనుమాన్ జెండాలు, కాషాయ తోరణాలు భారీ స్థాయిలో జాతీయ రహదారి మీద 4 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ములుగు మున్సిపల్ కమిషనర్ ఓర్వలేని తనంతో మొత్తం హనుమాన్ జెండాలను తోరణాలను కార్యక్రమం మీద పగపట్టినట్లు తన సిబ్బందితో మెయిన్ రోడ్డు మీద ఎక్కడ కనిపించకుండా తీయించాడు.ఈ సంఘటను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ములుగు మున్సిపాలిటీ ప్రధాన ద్వారం ముందు మున్సిపల్ కమిషనర్ తుగ్లక్ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా చేశారు.హనుమాన్ జెండాలు,తోరణాలు ఏపార్టీకి సంబంధించినవి కావని, అవి ధర్మబద్ధమైనవని కమిషనర్ గుర్తు ఎరగాలని,అవి తొలగించడానికి ఏ పార్టీల జెండాలు కావనే విషయం అవగతం చేసుకోవాలని అన్నార.అలాగే హిందువుల మనోభావాలను ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.మే 12న హనుమాన్ పెద్ద జయంతి పండగ ఉందని,ఇప్పటికైనా తొలగించిన హనుమాన్ జెండాలని,తోరణాలను మళ్లీ మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటు చేయించాలని శ్రీ క్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ కోరారు.లేని యెడల ములుగు పట్టణ బంద్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు.కమిషనర్ తీరుని మార్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు,హనుమాన్ స్వాములు అనుముల సురేష్,ఇమ్మడి రమేష్, బాణాల రాజు,బైకాని నట రాజ్ ,చింతలపూడి భాస్కర్ రెడ్డి,సిరికొండ బలరాం,గాదం కుమార్,కొనుపుల కుమార్, అల్లె శోబన్,భూక్య జవహర్, ఇమ్మడి రాకేష్ యాదవ్,గంగి శెట్టి రాజ్ కుమార్,ఎల్కతుర్తి శ్రీహరి,సూర్యదేవరవిశ్వనాథ్,మమన్ యాదవ్,లకావత్ రాజ్ కుమార్,భాషవేన మహేందర్,దొంతిరెడ్డి రవి రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖిలా వరంగల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి (బి. ఆర్.ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి మరియు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వరంగల్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ "బి.ఆర్.ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక. మన ప్రియతమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒంటి చేత్తో ప్రారంభించిన మలిదశ ఉద్యమం కోట్లాది ప్రజల ఆశయాలను నెరవేర్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించింది. ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది" అని పేర్కొన్నారు.అదేవిధంగా,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత ఆయనది 2001 ఏప్రిల్ 27న కొద్దిమందితో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు 26 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం. ఎన్నో అడ్డంకులు, అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు.మరియు తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం

**ఖిలా వరంగల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34 డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కేక్ కట్టింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ నాయకులు బిల్లా రాజు, కలకొండ అభినాష్, మీసా శ్రీనాథ్, తడకపెల్లి భాస్కర్, పోలేపాక రాజు, మధుసూదన్, గోగుల ఇందిరా, స్థానిక మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సై నరసింహారావుకు ఘన సత్కారం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అద్దూరి అనిల్ మాదిగ



**ఎల్కతుర్తి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )** ఎల్కతుర్తి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై నరసింహారావుకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అద్దూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అనిల్ మాదిగ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఎస్సై నరసింహారావు పనిచేయాలని కోరారు. మండలంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై నరసింహ రావుకు ఎమ్మార్పీఎస్ మండల పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో-కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ, చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అద్దూరి శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షుడు శనిగరం వంశీ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు బొంకూరి వంశీ మాదిగ, మండల నాయకులు చిలుముల రమేష్ మాదిగ, అద్దూరి నవీన్ మాదిగ, అద్దూరి ప్రశాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయపర్తి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ అమరవీరుల స్తూపం వద్ద సోమవారం తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక మన గులాబీ జెండా అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండాఅభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా నుభారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ జెండా ను ఎగుర వేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్. మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, బందెల బాలరాజు, కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గారే నర్సయ్య, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, గారే వెంకన్న, బంకు యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, పెద్దగోని జీవన్, బల్లెం యాదగిరి, కుమార్, దేవేందర్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనని పొరపాట్లు లేకుండా నిర్వహించాలి: ఎమ్మార్వో



**దేవరుప్పుల ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి ):** -త్వరలో జరగబోయే జనగణనని ఏ పొరపాట్లు లేకుండా జాగ్రతగా నిర్వహించాలని దేవరుప్పుల మండల తహసీల్దార్ మహ్మద్ అశ్ఫాక్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ లో సూపర్వైసర్లకు, ఎన్యూమరేటర్లకు సోమవారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని వారు మాట్లాడారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఈ కార్యక్రమం ఉంటుంది అన్నారు. మండల విద్యాధికారిణి కళావతి, ఫీల్డ్ ట్రైనర్లు తిరుపతి రెడ్డి, రాజేందర్ తదితరులున్నారు.

## ములుగు,భూపాలపల్లి జిల్లాల ఇంచార్జీగా కొత్తపల్లి యాకూబ్

- తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బొమ్మకంటి సిద్దిరాజు ప్రకటన



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లా రెడ్డి పార్టీ అనుబంధ తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న కొత్తపల్లి యాకుబ్ ను ములుగు,భూపాలపల్లి జిల్లాల ఇంచార్జీగా నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి సిద్దిరాజు సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఈమేరకు ములుగు జిల్లా కేంద్రంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి హాజరై దిశానిర్దేశం చేశారు. 140వ మేడేను పురస్కరించుకుని మే-1 నుండి 7 వరకు గ్రామ, పట్టణ,బస్తీ,పారిశ్రామిక ప్రాంతాలు,మండల కేంద్రాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి, చికాగో కార్మిక అమర వీరులకు ఘన నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.గోదావరి లోయ విప్లవ ప్రతిఘటన ఉద్యమ నిర్మాణంలో క్రియా శీలకంగా వ్యవహరించిన కామ్రేడ్ టి.మధుసూదన్ రాజ్ కార్మికరంగంలో చేసిన కృషిని వివరించారు.తిరిగి అలాంటి పోరాటాన్ని ములుగు ప్రాంతాల్లో బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణానికి పూనుకోవాలని కోరారు.కామ్రేడ్ సామ అంతి రెడ్డి,పూలక్క,గొడ్డలి భిక్షం లాంటి అమరులత్యాగాలతో ప్రతిఘటన పోరాటాలను బలోపేతం చేయాలని అన్నారు.తెలంగాణ రైతు కూలీ సంఘం రెండు జిల్లాల ఇంచార్జీగా ఎన్నికైన కొత్తపల్లి యాకుబ్ వర్గపోరాటాలలో ప్రజలను కదిలించి,దోపిడీ, పీడన,అణిచివేతకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను తీవ్రతరం చేసే క్రమంలో కలిసి వచ్చే వారితో కలిసి పనిచేయాలని షేక్ షావలి సూచించారు.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- పస్రా లో యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహణ




**ములుగు/పస్రా, ప్రజా జ్యోతి ఏప్రిల్ 27**యువత డ్రగ్స్ కు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలినీ సి ఐ దయాకర్ ఎస్ ఐ తాజుద్దీన్ అన్నారు.మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్. ఆదేశాల మేరకు డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు సీఐ దయాకర్ పస్రా ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్ఐలు, తాజుద్దీన్ పీఎస్ సిబ్బంది, స్థానిక వైద్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పస్రా సెంటర్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించగా, స్థానిక ప్రజలు ఈ ర్యాలీకి మద్దతు తెలిపారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నర్సంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చంద్రయపల్లి బస్ స్టాప్ వద్ద గులాబీ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ చంద్రయ్య పల్లి పార్టీ వార్డు మెంబర్లు మాజీ వార్డ్ మెంబర్లు మాజీ ఎంపిటిసీ నర్సంపేట మండల నాయకులు. ఈ సందర్భంగా నర్సంపేట మండల యువ నాయకులు బయ్య నవీన్ మాట్లాడుతూ నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక,సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక,పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక,తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక,ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక.. భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది ఒక్కటే నినాదం.సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి,అరాచకం తాండవం చేస్తున్న కాలంలో వినిపిస్తున్నది ఒక్కటే ఆవాజ్.రేవంత్ పోవాలి కేసీఆర్ రావాలి ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతిపక్షంలోనైనాఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి, తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన బీఆర్ఎస్ పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తి మన బీఆర్ఎస్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,పార్టీ అధ్యక్షులు, పార్టీ ఉపాధ్యక్షులు,కార్యదర్శి క్లస్టర్ బాధ్యులు,వార్డు మెంబర్స్ మాజీ వార్డ్ మెంబర్స్,పార్టీ ముఖ్య నాయకులు,యువజన విభాగం బాధ్యులు,పాల్గొన్నారు.



# భారత జనగణన సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి





**నర్సంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణన 2027 డిజిటల్ సర్వే ప్రక్రియలో భాగంగా నర్సంపేట పట్టణ ప్రజలందరూ స్వీయ గణన ( సెల్ఫ్ ఎంయుమరేషన్ ) చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ స్వీయ గణన డిజిటల్ సర్వే అవకాశాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలినీ అన్నారు.ప్రజలు తమ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని కోరారు.స్వీయ గణన ప్రక్రియ ఏప్రిల్ 26 నుండి మే 10,2026వరకు కొనసాగుతుందనీ అన్నారు .జనగణనలో పాల్గొంటే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయనే అపోహలు పెట్టుకోవద్దని,వాస్తవానికి అర్హులైన వారికి పథకాలు మరింత సమర్థవంతంగా చేరడానికిఇది ఉపయోగపడుతుందని తెలిపారు. దేశభవిష్యత్తు ,ప్రణాళికలుసంక్షేమ పథకాల రూపకల్పనకు జనాభా లెక్కలు అత్యంత కీలకమని, జనాభా లెక్కల ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ విజేందర్, వార్డు ఆఫీసర్ సుష్మ,జనగణన సర్వే అధికారులు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన హేమాచలుని బ్రహ్మోత్సవాలు







**మంగపేట ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**మండలంలోని మల్లూరు గ్రామంలో స్వయంబుగా వెలిసిన శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ఉదయం ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 27 నుండి మే 6 వ తేది వరకు పది రోజుల పాటు జరగనున్న లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అంకురార్పణతో మొదలైన బ్రహ్మోత్సవాలను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల మల్లూరు లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చంద్ర శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం విష్వక్సేన పూజ, భగవత్ పుణ్యాహవాచన, రక్షాభంధనం, రుత్విక్ వరణం, ఉత్సవ మూర్తులకు స్నపనం, ఆళ్వార్ల తిరుమంజనం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏటూరునాగారం, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):**భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పార్టీ స్థాపకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) స్థాపించిన పార్టీ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు మేరకు, మండల పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎండి ఖాజా పాషా మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు సారథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉద్యమకారులు, స్థానిక నాయకులు, వార్డ్ సభ్యులు, యువజన ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. "జై కేసీఆర్ – జై తెలంగాణ" నినాదాలతో ఏటూరునాగారం మార్కెట్ సెంటర్ పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో మహిళ బిల్లును అడ్డుకోవడం ప్రతిపక్షాల దుర్మార్గమైన చర్య

- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి

**పాలకుర్తి ఏప్రిల్ 27/ ప్రజా జ్యోతి /** దేశ రాజ కీయాలలో మహిళల పాత్ర అవసరమని కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళ లకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించే ఉద్దేశంతో ఉభ యసభలలో బిల్లును ప్రవేశ పెట్టగా ఆ బిల్లును అడ్డుకోవడం ప్రతిపక్షాల దుర్మార్గమైన చర్యని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాల్నల్ మాచర్ల బిక్షపతి అన్నారు. సోమవారం మండలంలో బొమ్మెర గ్రామంలో పాలకుర్తి పట్టణ కేంద్రంలో పర్యటించి మహిళలతో సమావేశం నిర్వహించిన అనంతరం డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ బీజేపీకేంద్ర ప్రభుత్వం మహిళలకు దేశ రాజకీయాలలో వారి పాత్ర అవసరమని చట్ట సభల్లో రిజర్వేషన్ల గురించి 33 శాతం మహిళా రిజర్వేషన్ల ఆవశ్యకతను వివరించారు.పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడం ప్రతిపక్షాల దుర్మార్గమైన చర్యగా మహిళలు ముక్తకంఠంతో ప్రతిపక్షాల చర్యలను ఖండించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు దుంపల సంపత్, మహిళలు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవల కరపత్ర ఆవిష్కరణ మహోత్సవం

- **ఆలయ 41 వ వార్షికోత్సవ వేడుకలు**



నర్సంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి ) నర్సంపేట సోమవారం రోజున 07 వ వార్డు ద్వారక పేట ద్వారక శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నిత్య అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు శ్రీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవము బ్రహ్మోత్సవము శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ఆలయ చైర్మన్ కమిటీ, సభ్యులచే కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అర్చకులు, చైర్మన్ మాట్లాడుతూ మంగళవారం 05 మే 2026 నుండి 12 మే 2026 మంగళవారం వరకు జరుగు ప్రతి రోజు ఉదయం 5 గంటలకి సుప్రభాత సేవతో సహస్రనామార్చన సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ ఉత్సవం పారాయణం,అష్టలక్ష్మి మహాయాగం లక్ష్మీ సువాసిని పూజ సమ్మాళ్వార్ పరమపదోత్సవం,శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరాట్వారికి ఉత్సవ మూర్తులకి ఉత్సవ అభిషేకం విశేష అర్చనలు, ఉత్సవాజ్ఞ శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యహవాచనం రక్షాబంధనము ఋత్వికులకి దీక్ష వస్త్ర సమర్పణ ముత్సంగ్రహనం అంకురార్పణ ధ్వజపట అధివాసం శేషవాహన సేవ తీర్థ ప్రసాద గోష్టిగోపూజ ద్వారా తోరణా ధ్వజ కుంభ ఆరాధన యాగశాల ప్రవేశం మూర్తి కుంభ స్థాపన ధ్వజారోహణం గరుడ హోమం బలిహారము నిత్య వీధి హోమం భేరీ పూజ దేవత ఆహ్వానము బలి గద్యాలు ఎదుర్కోలు ఉత్సవం అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుప కల్యాణ మహోత్సవం, సహస్ర దీపారాధన సేవ ఉంజల్ సేవ, నిత్య హోమం బ్రహ్మోత్సవాలలో మహా పూర్ణాహుతి చక్రస్నానం దేవస్థానం వారి ఏకచతుర్విం శతి(41 వ) వార్షికోత్సవం దేవస్థానం మహాగోపురానికి శ్రీ విల్లిపుత్తూరు మణవాళ మహాముని సన్నిధి పీఠాధిపతి శ్రీ త్రిదండి శతకోపముని రామానుజ జి ఆర్ స్వామి వారి చే మహా కుంభాభిషేకం సహస్ర కుంభాభిషేకం 1008 దంపతుల కలుషముల చే అంగరంగ వైభవంగా నిర్వహించగా, శ్రీ సుదర్శన నరసింహ హవనము స్వామివారికి పూజ నైవేద్య ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా అర్చకులకు భక్తులకు పట్టువస్త్ర నైవేద్యంతో మహా అన్నదాన ప్రసాద వితరణ జరుగునని వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిత్య అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు శ్రీధర్ ఆచార్యులు బృందం,చైర్మన్ అధ్యక్షులు గంధం నరేందర్ గుప్తా కోశాధికారి బూరుగు సాంబయ్య ఉపకోశాధికారి మోతే నరేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు లింగాల వేణుగోపాల్ రెడ్డి గాండ్లోజు సురేందర్ కాసర్ల జయప్రద మోహన్ రెడ్డి చెరుకుపెల్లి గోపాల్ రెడ్డి తోట అశోక్ కమిటీ సభ్యులు సట్ల సతీష్ డ్యాగల సురేష్ గోపగాని వెంకన్న మోతే సంపత్ రెడ్డి గోపగాని నాగరాజు వరంగంటి ప్రభాకర్ గుండం కుమారస్వామి పోర్ల లింగమూర్తి గాండ్లోజు శరత్ ఎన్ వి కృష్ణారావు వికాస తరంగిణి బృందం భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మొక్కజొన్న రైతుల గోస... ధర్నా!

- కళ్ళల్లో కుప్పలు.. రోడ్లపై రైతులు
- 20 రోజులుగా ఎదురు చూపులు.. అందని గోనె సంచులు
- చెన్నారావుపేటలో నడిరోడ్డుపై బైఠాయింపు
- పైరవీలకే ప్రాధాన్యం అంటూ అన్నదాతలు ఆగ్రహం
- ఎమ్మెల్యే సొంత మండలంలోనే అరిగోసలా?
- రైతులకు బీఆర్ఎస్, ఎంపీసీఐయు మద్దతు.. నిలిచిన ట్రాఫిక్... రంగంలోకి పోలీసులు





**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని మొక్కజొన్న రైతులు సోమవారం ఉగ్రరూపం దాల్చారు.కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా నర్సంపేట – నెక్కొండ ప్రధాన రహదారిపై భారీ ధర్నా చేపట్టారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా రైతులు నడిరోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మరియు ఎంపీసీఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం వెంకన్న మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు.

**సమస్యల వలయంలో కొనుగోలు కేంద్రాలు....** ఏప్రిల్ 11న స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ, అప్పటి నుండి రైతులకు కష్టాలు తప్పడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.బస్తాలు లేవని అధికారులు చేతులెత్తేస్తున్నారని, సొంత డబ్బులతో కొనుగోలు చేయాలని, బస్తాకు 15 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని పిఎసిఎస్ సీఈఓ చిట్టే రవి చెబుతున్నారని రైతులు మండిపడ్డారు.కేంద్రాల్లో రైతులకు కనీసం తాగునీరు, నీడ కోసం టెంట్లు కూడా ఏర్పాటు చేయలేదని, మండుటెండలో చెట్ల కింద పడిగాపులు కాయాల్సి వస్తోందని కన్నీరు పెట్టారు.ఆరిన మక్కలను కూడా మళ్లీ ఆరబోయాలని, జల్లెడ పట్టాలని సీఈఓ పిఎసిఎస్ సిబ్బంది వేధిస్తున్నారని రైతులు ఆరోపించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మాట్లాడుతూ.. నెరవేర్చలేని హామీలు ఇచ్చి రైతులను మోసం చేయడం ఎందుకు? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏసీ రూమ్‌లో కూర్చుంటే, ఆయన సొంత మండలంలోనే రైతులు ఎండలో అలమటిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎంపీసీఐయు నేత కన్నం వెంకన్న మాట్లాడుతూ.. మండలంలో తక్షణమే మరో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వర్షాల వల్ల పంట తడిస్తే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

**రంగంలోకి పోలీసులు.. అధికారుల హామీ....** ధర్నా కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో ఎస్ఐ రాజేష్ రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి, ఉన్నతాధికారి (DM) డి ఎం రంజిత్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, ఉన్నతాధికారులతో చర్చిస్తామని డీఎం హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీ సిఐయు నేతలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలు



నర్సంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఆత్మగౌరవం హక్కులు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం సాగిన చారిత్రాత్మక ఉద్యమానికి ప్రతీకగా, 2001 ఏప్రిల్ 27న గులాబీ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన టిఆర్ఎస్ పార్టీ ప్రయాణం నేటికి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ శుభ సందర్భంగా, నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు,తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు,అలుపెరుగని బాటసారి, నా ఆత్మీయ మిత్రుడు పెద్ది సుదర్శన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను ఎదిరిస్తూ, సాగునీరు, తాగునీరు, ఉద్యోగ అవకాశాల కోసం ప్రజల్లో చైతన్యం నింపిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో సాగిన ఉద్యమం ప్రతి తెలంగాణవాసి గుండెల్లో నిలిచిపోయింది.ఆ స్ఫూర్తితో మీరు చేసిన సేవలు ప్రశంసనీయమైనవి.భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతూ అధికారంలోకి వచ్చి, మీరు ఉన్నత పదవుల్లో రాణిస్తూ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని, మీపై ఆ భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మీతో కలిసి రాజకీయ ప్రయాణం చేయడం నాకు గర్వకారణం.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**టేకుమట్ల ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి** టేకుమట్ల మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ప్రయాణికులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల చేతిలో ఆనాడు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే తప్ప తెలంగాణ అభివృద్ధి జరగదనే ఉద్దేశంతో 2021 వ సంవత్సరంలో మన నిధులు,మన నియామకాలు, మన నీళ్లు,మన ఉద్యోగాలు మనకే దక్కాలని ఒక దృఢ సంకల్పంతో తెరాస పార్టీని స్థాపించి సుమారు 14 సంవత్సరాలు. స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆనాడు కేంద్రంలో ఉన్నటువంటి యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించిన గొప్ప పోరాటయోధుడు కేసీఆర్ అని అన్నారు. అంతేకాకుండా సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంలో అభివృద్ధిలో భారతదేశంలోనే అన్ని రాష్ట్రాల్లో కన్నా ముందు వరుసలో నిలిపిన నాయకులు కెసిఆర్ అని అన్నారు.ఈ కా ర్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,ముఖ్య నాయకు లు ఆది రఘు,బందెల నరేష్, ఉద్దమారి మహేష్, మారం లింగారెడ్డి, కొంౢద ఓ దెలు,పెరకారి నర్సింగరావు,టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల స్వామి సర్పంచులు మా ట్ల శ్రీనివాస్,రామ దేవేందర్,పిట్టల వీరాస్వామి, ఉప సర్పంచులు ఎలవేన రజి త,అబ్బేంగుల రాజయ్య.ముఖ్య నాయకులు బొడ్డు సదానందం,టౌన్ ఉపాధ్యక్షులు తుమ్మల నాగరాజు , అచ్చ లచ్చయ్య,మేకల సుదర్శన్ వరదచారి,మారపెల్లి రాయకోమురు,మచ్చ రాజయ్య,సరిగమ్ముల ప్రభాకర్,అరుణ్ కుమార్, చింతకింది రాయనర్సు, సరోత్తం, రామస్వామి,రమేష్,ఓరుగంటి రాజేందర్, ఓనపాకాల శశి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వెంకటాపూర్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్, పాలంపేట గ్రామాలలో యాసంగి 2025 –2026 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయా రైతుల సమక్షంలో ఆయా గ్రామాల సర్పంచులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ హాజరై కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి,ధాన్యాన్ని కొలత చేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులు,రామానుజాపూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రాగుల రవి,పాలంపేట గ్రామసర్పంచ్ చల్లగొండ రాజు,ఉప సర్పంచ్ ప్రకాశ్,మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మేటి రాజిరెడ్డి, మాజీ ఎంపిపి బుర్ర రజిత సమ్మయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆయా సెంటర్ల ఇంచార్జీలు,హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 27,** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని సోమవారం స్థానిక తహసీల్దార్ వసంత రావుకు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ గోమాత భారతదేశ ప్రజలకు ఆరాధ్య దైవం, గోమూత్రం పేడ కేంద్ర ఎరువులకు పంటలకు ఉపయోగించడం ద్వారా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారంతో జీవనం మనుగడ కొనసాగుతుందని అన్నారు.కావున నేటినుండి దేశవ్యాప్తంగా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కనుకుల రాంరెడ్డి గుండ సురేష్ ప్రవీణ్, రాజేందర్,ప్రభాకర్, శ్రీనివాస్,మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యానికి బాలలే వారధులు..!

- డీసీపీ ధార కవిత
- తీగరాజపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా 'బాల పంచాయతీ' ప్రారంభం..



**సంగెం,ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** బాల పంచాయతీల ద్వారా గ్రామాల్లో బాలల భద్రతను పటిష్టం చేయడంతో పాటు సురక్షితమైన సమాజాన్ని నిర్మించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల'కార్యక్రమంలో భాగంగా,బాలల భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని సంగెం మండలం తీగరాజపల్లి గ్రామంలోని నోట్రేడామ్(NOTRE DAME)పాఠశాలలో 'బాల పంచాయతీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గోపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ కవిత మాట్లాడుతూ.. గ్రామంలోని 15 మంది బాలబాలికలను 'చైల్డ్ పార్లమెంట్'లేదా 'బాల పంచాయతీ'సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.వీరు భవిష్యత్తులో తమ భద్రతతో పాటు, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.ముఖ్యంగా గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం వంటివి చేస్తారని పేర్కొన్నారు.బాల పంచాయతీ సభ్యులు సూచించే సలహాలను స్వీకరించి,పోలీసు మరియు ఇతర ప్రభుత్వ యంత్రాంగం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కోరారు.

**పైలట్ ప్రాజెక్టుగా తీగరాజుపల్లి..**

మరో విశిష్ట అతిథి,జిల్లా రెవెన్యూ అధికారి (DRO) విజయలక్ష్మి మాట్లాడుతూ..బాలల భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ బాలపంచాయతీ కార్యక్రమానికి తీగరాజపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం సంతోషకరమన్నారు.రెండు నెలల తర్వాత పిల్లలు గుర్తించిన సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆమె తెలిపారు.అనంతరం 'మై ఛాయిస్ ఫౌండేషన్'ప్రతినిధులు జన్ను క్రాంతి,ఎర్ర శ్రీకాంత్ విద్యార్థులకు 'విజన్ డాక్యుమెంట్'పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ వెంకటేష్, AHTU ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్,షీ టీమ్స్ సీఐ సుజాత,భరోసా సీఐ సువర్ణ,పర్వతగిరి సీఐ రాజగోపాల్, పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్ కుమార్,జిల్లా సంక్షేమ అధికారి రాజమణి,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ,కోఆర్డినేటర్ బత్తుల కరుణ,డిఎల్పిఓ వేదవతి,ఎంపిఓ హర్షిత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వసుధ,ఇతర ప్రభుత్వ అధికారులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు

# గవిచర్ల పెట్రోల్ బంక్ వద్ద వాహన దారుల బారులు...

- -పెట్రోల్ కోసం గంటల తరబడి నిరీక్షణ
- -ఎండను సైతం లెక్కచేయని జనం





**సంగెం,ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గవిచర్ల గ్రామంలో గల పెట్రోల్ బంక్ వద్ద సోమవారం ఉదయం నుండి వాహనదారులు భారీగా క్యూ కట్టారు.పెట్రోల్ కొరత ఏర్పడవచ్చనే సమాచారంతో ఒక్కసారిగా జనం బంక్‌కు చేరుకోవడంతో అక్కడ కోలాహలం నెలకొంది.గవిచర్ల పరిసర గ్రామాలకు చెందిన వాహనదారులు,రైతులు తమ ద్విచక్ర వాహనాలు,ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున తరలివచ్చారు.బంక్ ముందు వాహనాలు కిలోమీటర్ మేర బారులు తీరడంతో రాకపోకలకు సైతం కొంత ఇబ్బంది కలిగింది.పెట్రోల్ ఎక్కడ అయిపోతుందో అన్న ఆందోళనతో వాహనదారులు గంటల తరబడి ఎండలో వేచి చూశారు.కొందరు బాటిళ్లు, డబ్బాలతో పెట్రోల్ కోసం వేచి ఉండటం కనిపించింది.బంక్ నిర్వాహకులు అందుబాటులో ఉన్న నిల్వలను వాహనదారులకు క్రమ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు.నిల్వలు నిండుకోకముందే పెట్రోల్ నింపుకోవాలని జనం పోటీ పడటంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది.

# కన్నాయిగూడెంలో మండల వ్యవసాయ అధికారి మంజు మహేష్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ శిక్షణ

- వర్షాకాల పంటలు, నానో ఎరువులపై నిపుణుల అవగాహన




**కన్నాయిగూడెం, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి న్యూస్) :** మండలంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త మధు ముఖ్య అతిథిగా హాజరై, రాబోయే వర్షాకాలంలో పండించే సన్నగింజ పంటల ప్రాముఖ్యతపై వివరించారు. భూసార పరీక్షలు ఎలా చేయాలి, వాటి ఫలితాల ఆధారంగా పంటల్లో ఎరువుల వినియోగం, నానో ఎరువుల ప్రాముఖ్యత, సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, అంతర పంటల సాగు వంటి అంశాలపై రైతులకు మార్గదర్శనం చేశారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ ఇంటి ఆవరణలో కూరగాయల సాగు, జీవన ఎరువులు, జీవన పురుగు మందుల తయారీ మరియు వినియోగంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ నూనె గింజల పంటలు మరియు అపరాల సాగు ప్రాముఖ్యతను వివరించారు. ఉద్యానవన విస్తీర్ణ అధికారి రమేష్ ఆయిల్ పామ్ సాగు విధానాలు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలపై వివరించారు. పశువైద్య అధికారి శ్రీనివాస్ పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, టీకాలు మరియు పశువుల దానాలో అజోల్ల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. కార్యక్రమం అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల మినికిట్ విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం డివిజన్ ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, కన్నాయిగూడెం డైరెక్టర్లు మాదాసు రాజేందర్, దుర్గం రామ్మూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, శాస్త్రవేత్త మధు, మండల వ్యవసాయ అధికారి మంజు మహేష్, ఉద్యానవన అధికారి రమేష్, పశువైద్య అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి, గుర్రేవుల సర్పంచ్ సౌజన్యతో పాటు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ

- మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
- వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు




**వెంకటాపురం,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** యువత మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..మాదకద్రవ్యాల వల్ల జీవితాలు నాశనమవుతాయని,యువతే డ్రగ్స్,మద్యం,జూదం లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని తెలిపారు.మద్యం సేవించి,హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపకూడదని అన్నారు.మైనర్ లైన తమ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని,రోడ్డు భద్రతా నియమాలు ఎవరు అతిక్రమించినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సైలు తిరుపతి రెడ్డి,సాయి కృష్ణ,ఏఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, వాహనదారులు,ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగెం మండలంలో ఘనంగా బీఆరెస్ ఆవిర్భావ వేడుకలు..!

- హోరెత్తిన జై కేసీఆర్ జై చల్లా ధర్మారెడ్డి నినాదాలు
- బాణసంచా మిఠాయిలతో కార్యకర్తల సందడి




**సంగెం,ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి(BRS)ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంగెం గ్రామ పార్టీ అధ్యక్షుడు అప్పే నాగార్జున శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.పార్టీ జెండా ఆవిష్కరణతో మొదలైన ఈ సంబరాలు మండలమంతటా గులాబీ మయంగా మారాయి.

**ఘనంగా ఆయా గ్రామాలలో జెండా ఆవిష్కరణ...**

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద పార్టీ ముఖ్య నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పార్టీ జెండాను ఆవిష్కరించారు.నల్లబెల్లి గ్రామ సర్పంచ్ మేరుగు హేమలత వీరేశం గ్రామ పార్టీ అధ్యక్షుడితో జెండా ఆవిష్కరణ చేయించారు.అదేవిధంగా పల్లర్గూడా గ్రామంలో పార్టీ అధ్యక్షుడు ఎం.డి.మైమొద్దీన్,చింతలపల్లి గ్రామంలో కుమారస్వామి,జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బాణసంచా కాల్చి,మిఠాయిలు పంపిణీ చేస్తూ కార్యకర్తలు సందడి చేశారు.జై తెలంగాణ..జై జై కేసీఆర్..అంటూ చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి.

**ప్రజల పక్షాన పోరాటమే లక్ష్యం..**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పుట్టిన ఈ పార్టీ,నేడు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్యకర్తలే వెన్నెముకగా నిలిచారని,రాబోయే రోజుల్లో కూడా ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,మాజీ జెడ్పీటీసీ గూడా సుదర్శన్ రెడ్డి,సంగెం సర్పంచ్ పేర్ల లలిత–రమేష్ యాదవ్,వీరితో పాటు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గులాబీ జెండాతో రెపరెపలాడిన ఎల్లాయిగూడెం

- ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు
- మండల యూత్ అధ్యక్షులు మనోజ్,పార్టీ శ్రేణులు



**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం పండుగ వాతావరణంలో జరిగాయి. గ్రామ కూడలిలో గులాబీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మంచాల మనోజ్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదురబోయిన సాంబయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రగతి ప్రదాత కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీ జెండాను సగర్వంగా ఎగురవేయడం సంతోషంగా ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్, భాషబోయిన రామలింగం, కందకట్ల రాజారామ్, పుటికల ముత్తయ్య, రాయపూరి సమ్మయ్య, కర్రె దూడయ్య, ఎదురబోయిన నరసింహస్వామి, కుక్కల రామచంద్రు, అర్కాల రాజేందర్, మంద సదానందం, మంద రవికుమార్, కర్రె కుమారస్వామి, మంద జంపయ్య, గాదె తిరుపతి, మంచాల వెంకన్న, గొల్ల అశోక్, గంధం శ్రీనివాస్, ఎదురబోయిన శ్రీను పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు చలివేంద్రాలు ఎంతో అవసరం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి: ఏప్రిల్ 27/ ప్రజా జ్యోతి /** ఎండాకా లంలో ప్రయాణికులకు త్రాగు నీరు సౌకర్యార్థం చలివేంద్రాలు ఎంతో అవసరమని టీపీసీసీ ఉపాధ్యక్షులు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు, కార్మికులు, ప్రజలకు ఉపశమనం కలుగు తుందని తెలిపారు. సేవా భావంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు, గిర గాని కుమార స్వామి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న , కార్యదర్శి పన్నీరు వెంకన్న, వార్డు సభ్యులు కామారం సునీల్, సలేంద్ర సందీప్, నాయకులు పెనుగొండ రమేష్, ఎడవల్లి సోమన్నయ్య, ఎండి యాకూబ్, ఎండి సలీం, కాదపాక భాస్కర్, సలేంద్ర శ్రీను, సంపత్, గణపురం భాస్కర్, ఎండి అబ్బాస్ అలీ, ఆదినారా యణ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శ



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 27,**ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందిన మూల రాజమ్మ కుటుంబాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య, పంచాయితీ కార్యదర్శి మహేశ్ లు పరామర్శించారు. గ్రామానికి చెందిన మూ ల రాజమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలె మృతి చెందింది. కాగా మృతురాలు కోడలు 6వ వార్డు సభ్యురాలు మూల మంజుల తిరుపతి లను సర్పంచ్ జంపయ్య, పంచాయితీ కార్యదర్శి మహేశ్ లు పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మార్క నగేష్, రేషన్ డీలర్ గులాం నసీరొద్దిన్, కారోబార్ నోముల కర్ణాకర్, సీనియర్ జర్నలిస్టు తడుక సుధాకర్, నాయకులు ఆకుల సుధాకర్, బండి రవి, తడుక కుమార్, మేదరి స్వామి, మూల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ బలిదానంతోనే ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు నెరవేరాయి

- ఆర్టీసీ ఉద్యమ చరిత్రలో శంకర్ గౌడ్ త్యాగం వెలకట్టలేనిది
- ఆర్టీసీ సమ్మె పై స్పందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు
- శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**నర్సంపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )** ఆర్టీసీ సమ్మె విజయవంతం కావడం, కార్మికుల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కారానికి ముందుకు రావడం శంకర్ గౌడ్ బలిదానం వల్లనే సాధ్యమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టిసి డిపో వద్ద ఆత్మ బలిదానం చేసుకున్న కోలా శంకర్ గౌడ్ కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్, బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్ లు వారి కుటుంబాన్ని పరామర్శించారు. మొదటగా నర్సంపేట డిపో వద్ద శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ముత్తోజిపేట గ్రామంలో శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యమంలో శంకర్ గౌడ్ బలిదానం వృధా కాలేదని, ఆయన బలిదానంతోనే రాష్ట్ర ప్రభుత్వం బెంబేలెత్తి ఆర్టీసీ జేఏసీ పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరించడానికి ముందుకు వచ్చి జేఏసీతో చర్చించి చర్చలను ఫలప్రదం చేసిందని ఆయన తెలిపారు. ఆర్టీసీ సమ్మెను విజయవంతం చేయడంలో బీసీ కార్మికులే అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని ఇందుకు శంకర్ గౌడ్ త్యాగమే సాక్ష్యం అని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మెను నివారించి జేఏసీతో చర్చించి కార్మికుల డిమాండ్ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఇదే సమయంలో కాగితాల రూపంలో కాకుండా ఆచరణలో అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలనీ,ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని వారి కుటుంబ సభ్యులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఇకముందు తెలంగాణలో ఏ ఉద్యమంలోనైనా శంకర్ గౌడ్ లాగా ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దని బలిదానాల ద్వారా పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బలిదానాలు బహుజనులు చేసుకుంటే అధికారం అగ్రకులాలు అనుభవిస్తున్నారని ఇది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు గమనించాలని ఆయన కోరారు.ఇక తెలంగాణలో శంకర్ గౌడ్ బలిదానమే చివరిది కావాలని బీసీలు చేయాల్సింది బలిదానాలు కాదని బరిగీసి కొట్లాడి హక్కులు సాధించుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ లోని కార్మిక సమాజం అండగా నిలబడాలని అందుకు అనుగుణంగా తమ వేతనాలు నుండి కొంతమేరకు శంకర్ గౌడ్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బండి స్వామి, కృష్ణ, గడ్డం యాదగిరి, శ్రీనివాస్, ఉపేందర్,బీసీ ఆర్ టి సి ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ అధ్యక్షులు గొలనకొండ వేణు,జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరు రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శులు గొడిశాల అశోక్ గౌడ్, సంగెం రమేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్, బీసీ ఆర్టీసీ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి, బీసీ ఆర్టీసీ నర్సంపేట డిపో అధ్యక్ష కార్యదర్శులు కందికొండ మోహన్, బొడిగె రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిశెట్టి రంగయ్య,గూడూరు మండల అధ్యక్షుడు పాపని శ్రీనివాస్,కార్యదర్శులు శీరంశెట్టి రాజేందర్ పెరక,గాండ్ల శ్రీనివాస్, వరుణ్ లతో పాటు బీసీ సంఘం నాయకులు,ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతరను జయప్రదం చేయండి

- తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు
- ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు పంపిణీ





**వెంకటాపూర్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మే ఒకటి నుండి జరిగే ఎరుకల నాంచారమ్మ జాతరను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు పిలుపునిచ్చారు. సోమవారం ములుగు జిల్లా పరిధిలో ఉన్న పలువురు ప్రముఖులకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ భాస్కర్ జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతితో కలిసి నాంచారమ్మ జాతర ఆహ్వాన పత్రికలను అందించారు. ఆహ్వాన పత్రికలు అందుకున్న వారిలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ కొమురయ్య,ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు,లక్ష్మీదేవిపేట సర్పంచ్ బోమ్మకంటి వంశావతి రమేష్,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడ్ వీరేష్,రామానుజాపూర్ సర్పంచ్ పెండెల అశోక్ లకు అందించారు.ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ.. నాంచారమ్మ జాతరకు ఎరుకల కులస్తులతో పాటు వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రతి ఏటా జాతరను విజయవంతం చేస్తున్నామని అన్నారు.జాతరకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మానుపాటి రమేష్,బానోత్ భాస్కర్,రంగి శెట్టి రవి,మధ్యల రమేష్, వీరగాని సాంబయ్య,చంద్ర మౌళి,అంతటి వెంకటేశ్వర్లు, పాలకుర్తి సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**చెన్నారావుపేట ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ జెండాను మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ఆవిష్కరించారు. జై తెలంగాణ జై కేసీఆర్ అనే నినాదాలతో పార్టీ కార్యాలయ పరిసరాలు మారుమోగాయి.

**కేసీఆర్ పాలన – తెలంగాణకు స్వర్ణయుగం...** ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షుడు ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ పార్టీని స్థాపించి, నాడు అసాధ్యమన్న రాష్ట్రాన్ని సుసాధ్యం చేశారని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిచిందని గుర్తు చేశారు.రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలతో కేసీఆర్ రైతన్నలకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ల వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు.

**కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష...** తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని నాయకులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వంత మండలంలో మొక్కజొన్న రైతుల గోసలు.!

- రైతు గోస పట్టదా?.. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ధర్నా
- మొక్కజొన్న కొనుగోలులో తీవ్ర జాప్యం
- గోనె సంచులు ఇవ్వకుండా కాలయాపన చేస్తారా?
- ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించకుంటే ఉద్యమం ఉధృతం: బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక





**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 11న స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్పటికీ, నేటికీ రైతుల ఇబ్బందులు తొలగలేదని మండిపడ్డారు.

### ››› అధికారుల అలసత్వం.. రైతుల ఆవేదన

ఆరబోసిన మొక్కజొన్నలు కాంటా వేయడానికి అధికారులు, కొనుగోలు కేంద్రం సిబ్బంది కనికరించడం లేదని నాయకులు ఆరోపించారు. కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయకుండా కాలయాపన చేస్తూ అమాయక రైతులను ఆగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంచుల గురించి స్థానిక సీఈఓ నీ రైతులు అడుగుతే మీరే బయట గోనె సంచులను కొనుగోలు చేసుకుని రావాలని బస్తాకు 15 రూపాయలు ప్రభుత్వం కట్టిస్తుందని పొంతన సమాధానం చెబుతూ ఆగ్రహించారు.

### ››› పక్షపాత ధోరణి

అధికార పార్టీ నాయకులు పైరవీలు చేసిన రైతుల మొక్కజొన్నలను మాత్రమే వెనువెంటనే కాంటా వేస్తున్నారని, సామాన్య రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.

### ››› ఏసీ రూముల్లో ఎమ్మెల్యే

మండలంలో రైతులు మండుటెండలో తల్లడిల్లుతుంటే, ఎమ్మెల్యే మాత్రం ఏసీ రూముల్లో కూర్చుని కాలం గడుపుతున్నారు. వారికి రైతుల బాధలు పట్టవా? అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### ››› వర్షం వస్తే పరిస్థితి ఏమిటి?

ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఒకవేళ వర్షం పడితే తడిసిన మొక్కజొన్నలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని, రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. స్థానిక అధికారి డిఎం రంజిత్ తో ఫోన్లో సంప్రదించి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ లేని పక్షంలో రైతుల పక్షాన భారీ ధర్నాలు చేయవలసి వస్తుందని హెచ్చరిస్తూ మండిపడ్డారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి.లేనిపక్షంలో రైతులందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు రైతులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ఇంధన కష్టాలు

- పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల బారులు



**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం నాడు పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్టాక్ నిండుకోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.పీఏసీఎస్ బంకులో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో, వాహనదారులందరూ సమీపంలోని భారత్ పెట్రోలియం బంకుకు పోటెత్తారు. ఒక్కసారిగా వాహనాల సంఖ్య పెరగడంతో అక్కడ భారీగా క్యూలైన్లు దర్శనమిచ్చాయి. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి వేచి చూడాల్సి రావడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు.చమురు కంపెనీల నుంచి సకాలంలో లోడ్ రాకపోవడం వల్లే ఈ కొరత ఏర్పడిందని బంకుల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఆర్డర్ పెట్టినప్పటికీ సరఫరాలో జాప్యం జరగడంతో వాహనదారులకు ఇబ్బంది కలిగిందని వారు వివరించారు. ముఖ్యంగా డీజిల్ కొరత వల్ల అటు రవాణా రంగం, ఇటు వ్యవసాయ పనులు చేసుకునే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇంధన సరఫరా క్రమబద్ధీకరించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కన్నాయిగూడెం మండలంలో గులాబీ జెండా ఆవిష్కరించిన సీనియర్ నేత కావేరి చిన్ని కృష్ణ
- కేసీఆర్ పోరాట స్ఫూర్తిని స్మరించిన నాయకులు



**కన్నాయిగూడెం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి ):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామ గ్రామాన అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కావేరి చిన్ని కృష్ణ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) స్థాపించిన పార్టీ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఈ వేడుకలు నిర్వహించబడినట్లు నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి పిలుపు మేరకు మండల వ్యాప్తంగా గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ గద్దెల వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన నాయకులు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, 14 సంవత్సరాల నిరంతర పోరాటంతో ప్రజల ఆశయాలను నెరవేర్చారని కొనియాడారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, పెన్షన్లు, ఉచిత విద్య, వైద్య సేవలు, 24 గంటల విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కేసీఆర్‌కే చెందుతుందని అన్నారు. మండల సీనియర్ నాయకులు పూజారి కిషోర్, కొండగరుల వెంకటయ్య, అల్లం ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ సమ్మయ్య, మావూరి వెంకటయ్య, లలిత శ్రీనివాస్, దుర్గం నారాయణ, గడ్డం నరేందర్, దేవర సుధాకర్, నామని తిరుపతి, గూరేవుల జగన్, రాజగోపాల్, చేర్ప సమ్మయ్య, కమల, లక్ష్మీనారాయణ, గోక్కుల శ్రీనివాసు, దుర్గం రాజేష్, దుర్గం రాజు, దుర్గం శివ, కనుక సేన, నరసింహారావు, రాంబాబు, హరిబాబు, రాజబాబు, రమేష్, మహేష్, జనగామ శ్రీనివాస్, రవీందర్, దుర్గారావు, సూరయ్య, సమ్మయ్య, ఎల్లయ్య, పాపారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు





**వెంకటాపూర్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సోమవారం ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ)అధికారులు ఈడీ ఎస్కే.గుప్తా,జేఈ గౌరవ చౌదరి,జేజీఎం బాలేందర్ కుమార్, డిజిఎంలు ఉమేష్ కుమార్, పర్వింద్ర తివారి, డిజీఎం వాసీమ్,ఎజిఎం గోపాలకృ ష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈఓ ఇమ్మడి భాస్కర్ స్వామి వారి శేషావస్త్రాలు బహుకరించగా, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ఆలయ చరిత్ర, శిల్పకళా వైభవం గురించి వారికి టూరిజం గైడ్ గోరంట్ల జయకుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట బేగంపేట విమానాశ్రయ అధికారులు, సిబ్బంది,ఆర్ఐ రమేష్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, దేవాదాయ శాఖ,పురావస్తు శాఖ,టూరిజం,రెవెన్యూ శాఖల సిబ్బంది ఉన్నారు.

# సామాజిక సమస్యలపై అవగాహన కల్పించిన ఎస్సై రమేష్

- బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా
- ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై పలిమేల



**పలిమెల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం పంకెన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా మరియు లింగ వివక్ష వంటి ముఖ్యమైన సామాజిక సమస్యలపై ఎస్సై రమేష్ సోమవారం రోజున ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని పంకెన ప్రభుత్వ పాఠశాలలోని ప్రాంగణంలో సామాజిక సమస్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగ ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ బాల్య వివాహల వల్ల కలిగే ఆరోగ్య, విద్య మరియు సామాజిక దుష్ప్రభావాలను వివరించడం తో పాటు బాలల అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరాలపై జాగ్రత్తలు, నివారణ చర్యలు మరియు చట్టపరమైన అంశాలపై పాల్గొనే వారికి స్పష్టమైన అవగాహన కల్పించడం తో పాటు లింగ వివక్షను నిర్మూలించడం, మహిళలకు సమాన హక్కులు కల్పించడం సమాజ అభివృద్ధికి ఎంత ముఖ్యమో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల (SHGs) సభ్యులు మరియు స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వారి భాగస్వామ్యం గ్రామ స్థాయిలో అవగాహనను మరింత బలోపేతం చేసిందని, సమాజంలో ఇలాంటి సమస్యలను అరికట్టడానికి అవగాహన, విద్య మరియు సమిష్టి కృషి అత్యవసరమని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో పలిమెల పోలీస్ స్టేషన్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల బంద్



**చెన్నారావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**మండల వ్యాప్తంగా ఎరువుల దుకాణాల యజమానులు సోమవారం సంపూర్ణ బంద్ పాటించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దుకాణాలను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరయ్య మాట్లాడుతూ.. ఎరువుల విక్రయాలపై డీలర్లకు ఇచ్చే కమీషన్‌ను నిత్యం తగ్గించడం అన్యాయమని మండిపడ్డారు. ఎరువుల అమ్మకాలపై డీలర్ల కమీషన్‌ను తగ్గించవద్దు.ఎరువులతో పాటు ఇతర అనవసరమైన ఉత్పత్తులను అంటగట్టే విధానాన్ని వెంటనే స్వస్తి పలకాలి.డీలర్లకు రావాల్సిన ఫ్రైట్ ఆన్ లెవల్ ఎఫ్ఓఎల్ ప్రయోజనాలను తక్షణమే అమలు చేయాలి.అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వ్యవసాయ అధికారికి అందజేశారు. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎరువుల వ్యాపారులు, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో మెరిసిన రిత్విక్ తేజ





**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (ఏప్రిల్ 27)**మార్షల్ ఆర్ట్స్ రంగంలో తెలుగు రాష్ట్రాల కీర్తిని చాటుతూ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన భారీ కరాటే ప్రదర్శనలో రిత్విక్ తేజ పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. జయంత రెడ్డి ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ, విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఈవెంట్‌లో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల నుండి సుమారు 1,212 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. కేవలం 11 నిమిషాల వ్యవధిలో అత్యంత క్రమశిక్షణతో ఏకధాటిగా కరాటే విన్యాసాలను ప్రదర్శించి అరుదైన రికార్డును రిత్విక్ తేజ నెలకొల్పారు. మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ మూగ రాజ్ కుమార్ తనయుడు రిత్విక్ తేజ కరాటే పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు.ఈ రికార్డు సృష్టించిన జట్టులో సభ్యుడిగా ఉన్న రిత్విక్ తేజ చిన్నతనం నుండే కరాటేపై ఆసక్తితో కఠిన శిక్షణ పొంది తన నైపుణ్యంతో అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందారు. లక్షలాది పంచులు, బ్లాక్స్‌తో కూడిన ఈ భారీ ప్రదర్శనను గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి స్వప్నిల్ పరిశీలించి, నిర్వాహకులకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.ప్రపంచ స్థాయి రికార్డులో భాగస్వామి అయిన రిత్విక్ తేజను పలువురు పోలీస్ అధికారులు, మార్షల్ ఆర్ట్స్ నిపుణులు మరియు స్థానికులు అభినందించారు. తన కుమారుడు గిన్నిస్ రికార్డు సాధించడం పట్ల తండ్రి రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ డీలర్ల నిరసన

**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (ఏప్రిల్ 27)**మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ పెస్టిసైడ్ సీడ్స్ రాష్ట్ర కమిటీ నాగుర్ల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ మండల అధ్యక్షులు ఏలేటి ప్రభురెడ్డి ఆధ్వర్యంలో ఫర్టి లైజర్స్ ఫెస్టిసైడ్స్ డీలర్లు సోమవారం బంద్ ప్రకటించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీలర్లు మాట్లాడుతూ ఎరువు బస్తాల పై ఎఫ్ ఓ ల్ లు ఇవ్వడం, లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇట్టి నిరసన కార్యక్రమంలో డీలర్లు తిరుపతిరావు, నరసింహారెడ్డి, రాజేశ్వరరావు, బాపురావు, విజయ భాస్కర్, మహేందర్, శివ శంకర్, నరసింహా చారి, రమేష్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

# కాంగ్రెస్‌పై చల్లా ధర్మారెడ్డి ఘాటు విమర్శలు





**పరకాల,ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహభరితంగా ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్ర జల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధత, ఐక్యత ఉంటే బిఆర్ఎస్ మరింత శక్తివంతమవుతుందని స్పష్టం చేశారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు లేకపోవడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి అంశాలు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు.ధరల పెరుగుదల, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం, పరిపాలనలో అయోమయం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై మరింత ఉత్సాహంగా పోరాటం చేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుకు పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల భద్రతకు సమిష్టి కృషి అవసరం

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపు



**వరంగల్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):**ప్రజా పాలన ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఐదవ థీమ్ కింద ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వరంగల్ ఎంజీఎం వద్ద గల ఐఎంఈ హాల్లో సోమవారం నిర్వహించిన తొలి రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ గృహాల్లోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యశ్రీ కార్డులు, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిడబ్ల్యుఓ రాజమణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, డిఎంహెచ్వో సాంబశివరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ట్రైనీ ఐఏఎస్ సాయి శివాని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి):**హనుమకొండ జిల్లాకు శిక్షణలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సోమవారం హన్మకొండ కలెక్టరేట్లో విధుల్లో చేరారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పలువురు అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.శిక్షణ కాలంలో భాగంగా పరిపాలన, రెవెన్యూ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందేందుకు ట్రైనీ కలెక్టర్ సాయి శివాని వివిధ శాఖల పనితీరును పరిశించనున్నారు.

## వేగవంతం గా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతర పర్యవేక్షణ అవసరం

- టోకెన్ పద్ధతిని పాటించాలి కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి
- వేసవి జాగ్రత్త లు తీసుకోండి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారం గా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.పెంబర్తి లో ఏర్పాటు చేసిన ఐకేపీ, పిఎసిఎస్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని, దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగంగా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయంలో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**వర్ధన్నపేట ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలంలోని చంద్రుతండ , రామ్ దన్ తండ గ్రామాలలో పిఏసిఎస్(పాక్స్), వర్ధన్నపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రెండు లక్షల వరకు రైతురుణ మాఫీ, రైతు భరోసా ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12000/- లు పెట్టుబడి సహాయం, సన్నాలకు క్వింటాల్ కు 500/- బోనస్, మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వ్యవసాయ యాంత్రికరణకు 50% సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. పంట దిగుబడి పెరగడంతో పాటు నాణ్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉదేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ఇచ్చి దాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలుతో సీజన్ కు ప్రభుత్వానికి 5000 కోట్ల నష్టం వస్తుందని అయినప్పటికీ రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలుకు 23000 కోట్లు, మక్కల కొనుగోలుకు 5000 కోట్లు ప్రభుత్వం రుణంగా తీసుకుందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు దాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా నాయకులు మరుపట్ల సాయికుమార్,చంద్రు తండా సర్పంచ్ భూక్యా లీలా, రామ్ దన్ తాండ సర్పంచ్ గూగులోత్ వెంకన్న , మాలోత్ చిట్టి బాబు, మాజీ ఎంపీటీసీ గూగులోత్ సరోజ, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగులోత్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ గూగులోత్ గోపాల్, గూగులోత్ ఈర్యా, మాజీ ఎంపీటీసీ గూగులోత్ మంగులాల్,తదితరులు పాల్గొన్నారు.

## అర్చనకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందనలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించిన విద్యార్థిని అర్చనను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందించి ఆశీర్వదించారు. వీణవంకకు చెందిన కిరణ్ కుమార్ కుమార్తె అయిన అర్చన, హన్మకొండలోని రెసోనన్స్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ విభాగంలో చదివి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. ఆమె సాధించిన ఈ ఫలితం కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా అర్చన తన తండ్రి కిరణ్ కుమార్‌తో కలిసి ఎంపీ రవిచంద్రను, ఆయన పెద్దన్న కిషన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారిద్దరూ అర్చనకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత కృషి చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని సూచిస్తూ ఆమెకు ఆశీస్సులు అందించారు. అర్చన సాధించిన ఈ విజయంపై స్థానిక ప్రజలు, స్నేహితులు అభినందనలు తెలుపుతూ ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ ఉత్సవాలు

**పాలకుర్తి ఏప్రిల్27 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రం లోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో సోమవారం టిఆర్ఎస్ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండను టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పాము శీను ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎఫ్ ఎస్ సి చైర్మన్ మాజీ బొబ్బల అశోక్ రెడ్డి,వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, ఏఎంసీ చైర్మన్ మాజీ మూస్కు రాం బాబు, మాజీ వైస్ ఎంపీపీ దార శారద శంకరయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు కదుదుల కరుణాకర్ రెడ్డి, వీరమ నేని సోమేశ్వరరావు, గ్రామ సర్పంచి కమ్మగాని విజయ నాగన్న, ఉప సర్పంచ్ గాదపాక కిరణ్, కొండపురం సర్పంచ్ గడ్డం కిరణ్, తొర్రూర్, మల్లం పల్లి సర్పంచ్ లు పస లాది యాకస్వామి, పోశాలావెంకన్న, మాజీ సర్పం చ్ లు కలువల భాస్కర్ రెడ్డి, కత్తి సైదులు సోమయ్య, కళింగ రావు, పాపారావు,మాటూరి యాకయ్య, కీర్తి ఉమా మీనా పాల్గొన్నారు.




## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి ఏర్పోర్ట్ 27 (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 247 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిఆర్‌డిఓ నూరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కరాజుపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**తరిగొప్పుల ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ సంపత్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ స్థాపన లక్ష్యాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంచి నీళ్ల రాజు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలని, అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ హరిత సుదర్శన్ సినియర్ నాయకులు వెంకటేష్ జైపాల్ రవీంద్ర చారి వార్డ్ మెబార్స్ రాజు రమేష్ నాయకులు,కనుక రాజు సంపత్ రాజు అనిల్ వెంకట స్వామి రమేష్ హరీష్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**వెంకటాపురం,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని ఆ పార్టీ నాయకులు అన్నారు.సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దిమ్మ వద్ద మండల అధ్యక్షుడు గంప రాంబాబు,జిల్లా నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం గులాబి జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ ఎప్పుడు ముందుంటుందని,మండల అభివృద్ధిలో నాయకులు కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని పార్టీని నమ్ముకున్న వాళ్లకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు పార్టీ సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ,చిడెం రవికుమార్, గుడుంబా శ్రీను,జక్కుల సమ్మయ్య, నాని, కన్నారెడ్డి, జానకమ్మ, మోహన్ రావు, మహిళా కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుల్ల యకాంతం ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, వెంకట్రారావుపల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని -యకాంతం శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.